
# నిశ్చలదీపం



"నన్ను తీసుకు వెళ్ళటానికి వచ్చారటగా!" అన్న పలకరింపు విని, తూర్పు వైపు ద్వారాన్నానుకుని నిలబడి యోచన గావిస్తున్న కపర్ది, జరీ అంచు ఉత్తరీయాన్ని ఎడమ భుజం నుంచి కుడి భుజం మీదకూడా కప్పుకుంటూ చిరునవ్వుతో వెను దిరిగాడు. "ఏం? నాకీ అర్హత, అధికారమూ లేవా, లలితా?" అనడిగాడు, తదేక దృష్టితో భార్యను వీక్షిస్తూ.

దృఢమైన అతడి వక్షస్థలానికి ఆచ్ఛాదన నిస్తున్న ఆ జరీ అంచు ఉత్తరీయాన్ని అయిష్టంగా గాంచుతూ క్రోధంగా అన్నది లలిత: "దశాబ్దం నాడే మీ అధికారం గురించి తెలును కున్నారు. గతించిన విషయాన్ని చర్విత చర్వణా మొనర్చుకోవటం మీకు సరదా కాబోలు!"

ఆమె కోపంగా అంటున్నా కపర్ది శాంత సౌహార్ద్రతల్నే కనపరిచాడు. "సరదా, ఆసక్తి లేదు. అయితే, దశాబ్దం క్రితం నేను కట్టిన మాంగల్యం నీ మెడలో ఇంకా ఉంది. దాన్ని నువ్వు తీసి ఇవ్వగలిగితే నీకు నా అధికారం ఉండదు. నిన్ను రమ్మని నేను కోరను" అన్నాడు.

మాంగల్యం ఇవ్వమనటంతో నిర్ఘాంత పోయింది లలిత. రోషావమానాలతో శిరస్సు నెత్తిన ఆమె కనులు వాలి పోయాయి మరు క్షణం లోనే.

కపర్ది నవ్వాడు గంభీరంగా. "చూశావా! నా కన్నా అధిక పవిత్రత నందుకుంటోంది— నా చేధరింప చేయబడిన మాంగల్యం. నువ్వే మాంగల్యాన్నెంతో పవిత్రంగా భావిస్తున్నావో, ఆ మాంగల్య పవిత్రతతోనే నా ఇంటి గృహిణీత్వాన్నికూడా స్వీకరించక తప్పదు."

అతడి హితవును ఆజ్ఞగా భావించిన లలిత కోపంగా అడిగింది: "ఇది ఆదేశమా?"

ఆమె వ్యంగ్యంగా ప్రశ్నిస్తుంటే అతడు వెక్కిరించాడు— "అవును, ఆదేశమే! అంతేకాదు. దీన్ని నువ్వు నిరంకుశ శాసనంగా భావించినా నాకిబ్బంది లేదు. నానుంచి నువ్వు ముభావతను కోరుతున్నావు. కానీ, నేను వ్యవసాయదారుణ్ణి, లలితా! విద్యా విహీనులూ, అమాయకులూ అయిన నా సహచరులతో నేను ఆప్యాయతని, వాత్సల్యతని మాత్రమే ప్రదర్శించాలి. అలా అని నన్ను వాచాలుడుగా భావించకు. నా సహచరిణికి మాత్రం అమరాగాన్ని ఇస్తాను. కాకపోతే ఆలోచనాహీనమైన ఆమె నా ఆధిక్యతను గుర్తించ లేదంతే!" అన్నాడు, కొంటెగా నవ్వుతూ.

"ప్చ్! జన్మతః వచ్చిన ఈ మూర్ఖత్వం నడుమ నెలా మారుతుంది?" అంటూ నిట్టూర్చింది.

"మారదు, లలితా! పైగా మరింత దృఢ పడుతుంది. నేను నీకు మాట్ నేనుకుని హోదా ప్రదర్శించటం ఇష్టమైతే— నాకు నా వృత్తికి తగినట్లు జరీ అంచు పంచెల్లో ఉత్తమ పురుషుడుగా గౌరవాన్ని పొందటం, వాత్సల్యాన్ని వ్వటం కాంక్షణీయం. ఈ జన్మ కిక నా నిశ్చయం, అలవాట్ల లో మార్పు రాదు. అగ్ని సాక్షిగా నన్ను స్వీకరించి నందుకు నీకూ నన్ననుసరించక తప్పదు" అన్నాడు, దృఢ స్వరంతో.

లలిత రుస రుస లాడింది , అతడి నిశ్చయానికి. "శాసనంతో బానిసత్వాన్ని ప్రదర్శించడటం కూడా 'ఉత్తమ పురుష లక్షణమేనా?" అనడిగింది రోషంగా.

"నిస్సంశయంగా! మూర్ఖుల ఎడ, వివేకహీనుల పట్ల అనుసరించ తగినది. నువ్వు త్వరగా సర్దుడు పూర్తి కానిస్తే వేకువనే బయలుదేరి, సూర్యోదయానికి ఇల్లు చేరుకో వచ్చు" అన్నాడు.

"నా సర్దుడు పూర్తి కావటం ఏమంత సులభం కాదు" అన్నది విసురుగా.

కపర్ది నవ్వాడు, ఆప్యాయంగా. "నువ్వు సుకుమారి వని తెలుసు. అత్తయ్యగారు ఏర్పాట్లు చేస్తారు" అన్నాడు. అతడు నవ్వుతుంటే మరింత విసుగ్గా అన్నది లలిత: "నాన్నగారు పట్నం వెళ్ళారు, మన ఇద్దరికీ బట్టలు తేవటానికి. ఆయన తిరిగి రావాలి కదా?"

"ఈ రాత్రికి తప్పక వస్తారు. మన ప్రయాణ నిర్ణయం ఆయనకు తెలుసు. అన్నట్లు బట్టలు తేవడానికి వెళ్ళా రన్నావు. నీకు జరీ అంచు నేత చీరలు తెస్తారా?" అనడిగాడు హాస్యంగా.

"ఎందుకు తీసుకు రారు? రేపటి నుంచి చల్ల చేయటం, లేగల్ని బుజ్జగించటం, ఇరుగమ్మలు పొరుగమ్మలతో మట్టి ఇంట కూర్చుని లోకాభిరామాయణం చర్చించటం— ఎన్ని ప్రత్యేకమైన పనులున్నాయి. వాటి నిర్వహణకు తగిన దుస్తులు ఉండద్దూ!" అన్నది వ్యంగ్యంగా.

"నిజమే, లలితా! నాన్నగారి హఠాన్మరణంతో ఒక్క పుత్రుణ్ణైనా వ్యవసాయాన్ని చేపట్టక తప్పలేదు. గృహ బాధ్యతల్ని నిర్వహించుకుంటూ బస్తీ అలవాట్లని విసర్జించిన నాతో పాటు నువ్వూ నా సహచరత్వాన్ని సార్థక పరచాలి కదా! కపర్దికి తగిన గృహిణి అతని భార్య అని అందరూ మెచ్చుకో వద్దూ?" అన్నాడు అనునయంగా.

అతడి అనునయాన్ని ఈసడించింది లలిత. "తగిన గృహిణి గానా?"

"అవును. కాదని నువ్వు తృణీకరించినా, ఇది నీకు ఆచరించ వలసిన ధర్మం" అంటూ ఆమెకు మరొక అభిప్రాయ వ్యక్తీకరణ కవకాశమీయకుండా నిష్క్రమించాడు అటు నుంచి.

లలిత కనులు విస్ఫులింగాలు కురిపించాయి.

పది సంవత్సరాల క్రితం వివాహమైన సంవత్సర మందే భర్త వ్యవసాయం చేపట్టిన కారణంగా అతణ్ణే, సంసారాన్ని తిరస్కరించి పుట్టింట చేరిన భార్యపై ఎలాంటి అసహ్యమూ, ద్వేషమూ లేక క్షమతో, అనురాగ వాత్సల్యాలతో దశాబ్దం తరవాత పరిపూర్ణ సహృదయతతో భార్యను కాపురానికి తీసుకు వెళ్ళను స్వయంగా విచ్చేసిన జామాత ఔదార్యానికి సంతృప్తి నందిన అత్త మామలు అతడిని ఉచిత రీతిని గౌరవించి, పెద్దాపురం జరీ అంచు వస్త్రాలతో ప్రత్యేకంగా సత్కరించారు.

తాను కోరిన ప్రకారం ఆ రాత్రే విచ్చేసిన మామగారికి కృతజ్ఞత తెలుపుకుంటూ, భార్యకు పెడుతున్న వెంకటగిరి జరీ అంచు చీర చూసి మామగారితో అన్నాడు: "నాకు భార్య అన్న నిరూపణ గావించనా ఈ చీరెలు ప్రత్యేకం తెచ్చారే? ఆవిడకు ఫారిన్ నైలెక్స్ చీరెలు తెస్తే బాగుండేది. అవి ధరించటం నాకు నిషిద్ధం కాదు కదా?" అని.

మామగారు మరింత సంతృప్తి నందారు, అతడి సహృదయతకు. "ఫరవాలేదు, బాబూ! ఈ జరీ అంచు బట్టల్లో మీ గొప్పతనానికి భంగం కలిగింది కన కనా? లలితకూ అంతే!" అన్నారు.

అందరి వద్దా తగిన రీతి వీడ్కోలు పొందుకుని, మైసూర్ గిత్తలను కూర్చిన ప్రత్యేకమైన బండిలో స్వగృహానికి బయలుదేరాడు కపర్ది, భార్యా సహితుడై. ఊరు నధిగమించి, బండి దారిలో చేరింది వాళ్ళ బండి. చలి వెనక బడి ఎండలు మండే రోజులు. అరుణభానుడు ప్రపంచ పర్యటనకై సన్నాహాలు గావిస్తూ సంధ్యా వందనాలను, అర్ఘ్యాలను స్వీకరిస్తూ అస్తాద్రిని అధిరోహిస్తున్నాడు.

బండి నిండుగా సారె నింపిన కారణంగా చివర కూర్చున్న భార్యను క్రీగంట వీక్షిస్తూ కొంటెగా ప్రశ్నించాడు కపర్ది, తొట్టెలో కూర్చుని గిత్తలను

## శ్రీ లక్ష్మి

అదిలిస్తూ, నవ్వుతూ: "కుమార్తె శాశ్వతంగా కాపురాన్ని చెయ్యగల దన్న ఆశ కాబోలు, బండి నిండుగా సారె నింపారు!"

"వారు సారె ఇచ్చినంతలో కుమార్తె కాపురం చెయ్యాలన్న నియమం కానీ, తిరిగి రాకూడదన్న నిబంధన కానీ లేవుగా!" అన్నది లలిత విసురుగా.


"ఉన్నాయి." ఆమె ఎంత విసురుగా పలికిందో, తా నంత శాంత సౌమ్యతలను ప్రదర్శించాడు కపర్ది. "కరుణ సహితంగా సుధ మా ఇంట శాశ్వత నివాసానికే వచ్చింది. అదనుడుము, ముఖ్యంగా ఆమె భర్త దృష్టిలో నైనా మనం గౌరవనీయమైన కాపురాన్ని సాగించక తప్పనప్పుడు నువ్వు తిరిగి వెళ్ళకూడదన్న నిబంధన తప్పని సరి కదా!" అన్నాడు.

"కరుణన్నయ్య సహితంగా సుధ మన ఇంట శాశ్వతనివాసానికై వచ్చిందా?" లలిత వదనం లో కోటి జ్యోత్స్నలు వెలిగాయి. ఆమె స్వరంలో కదులాడిన సంభ్రమానికి తనలో తానే మందహాస మొనర్చుకున్నాడు కపర్ది. "అయితే, నా రిక్కడే శాశ్వతంగా ఉంటా రన్న మాట" అనడిగింది సంతసంగా.

స్వగత మందహాసాన్ని బహిర్గత పరిచాడు కపర్ది. "అవును, దేవిగారి కిక స్వగృహంపై ప్రసన్నత కలగవచ్చు. తమ ఊరిలోని పొలాన్నికూడా విక్రయించి సారవంతమైన భూమి సరసమైన ధరకు అమ్మకానికి వచ్చిందని పాతిక ఎకరాలు కొన్నారు" అని చెప్పాడు.

కరుణకుమార్ వ్యవసాయదారుడైనా ఫారినర్లా సర్వకాల సర్వావస్థలయందూ టెర్లిన్, టెరికాట్ ఫుల్ డ్రెస్‌లో గంభీరంగా సంచరిస్తుంటాడు, మేడ పై భాగంలో. అమిత మిత భాషిత్వంతో, ధీర గంభీరతతో పలకరించిన వారిని సహితం చిరునవ్వుతో క్లుప్తంగా రెండు మూడు పలుకులతో క్షేమ సమాచార విచారణ ముగిస్తాడు. పొలంలో సహితం అతడి ప్రవర్తన అంతవరకే పరిమితం. ఏ పరస్త్రీ కంట పడిన వెంటనే సర్ప ద్రష్టుడులా తొలగిపోతాడు, దవ్వులకు. పంచని శరీరంతో ముభావంగా ఉన్న అతడికి ఎవ్వరూ ప్రత్యేకమైన వారైనట్లు కనుపించరు.

స్త్రీల కారాధకుడైన కరుణకుమార్ ప్రవర్తనకు పూర్తి వ్యతిరేకి కపర్ది. దృఢమైన శరీరంతో, సదా చిరునవ్వు లొలికిస్తూ, హాస్యాన్ని కొంటెతనాన్ని





ప్రసిద్ధ రచయిత్రి శ్రీమతి కె. రామలక్ష్మికి శ్రీమతి మాధవీ లత తాను రచించిన నవల 'డాక్టర్ మాధవి'ని అంకితం ఇచ్చారు. సభకు శ్రీ పాలగుమ్మి పద్మరాజు అధ్యక్షత వహించారు. శ్రీ డి. వి. కృష్ణశాస్త్రి గ్రంథావిష్కరణ చేశారు. ప్రథమంలో శ్రీ బి. ఎస్. ఆర్. కృష్ణ స్వాగతం పలికారు. ప్రొఫెసర్ జి. లలిత గ్రంథాన్ని సమీక్షించారు. శ్రీమతి ఎ. శేషోవతి, శ్రీ ఎమ్. ఎస్ రెడ్డి, శ్రీ ఎల్లోరా ప్రసంగించారు.

సందర్భోచితంగా ప్రదర్శిస్తూ, తాను సంతస మందుతూ, ఎదుటి వారిని ఆహ్లాద పరుస్తూ ప్రత్యేక వ్యక్తిత్వాన్ని నిలుపుకుంటా డతడు. అతడి దృష్టిలో స్వపర భేదానికి గానీ, స్త్రీ పురుష తారతమ్యాలకు కానీ ఇసుమంతైనా తావు లేదు. పెద్దాపురం, ఉప్పాడ, బరంపురం జరీ అంచు పట్టు వస్త్రాలే అతడికి ఉపయోగ యోగ్యమైనవి.

సర్వులకూ దైవ తుల్యుడైన కపర్ది కన్నా స్టైల్ ప్రదర్శిస్తూ ఎవరికీ ఎలాంటి అభిమానాన్ని కలిగించని కరుణకుమార్ లలితకు ఆరాధనీయుడు, గౌరవనీయుడు. ముఖ్యంగా ఆమె నాకర్షించిన విషయం—తన భార్యనుకూడా తన కనుగుణంగా ఫారిన్ జార్జెట్, నైలాన్, నైలెక్స్ చీరెలతో ఆధునికంగా మసల జేస్తాడు.

గేటు బయట బండి దిగుతున్న లలిత చెంతకు పసిపాపలా పరుగెత్తుకు వచ్చింది సుధ. "హల్లో, వదినా!" అంటూ ఫాషన్‌గా అందుకుంది ఆమె చేయిని.

సుధకు కేటాయించిన వాటాకు ప్రత్యేకంగా పలచని నైలెక్స్ తెరలు అమర్చి ఉన్నాయి. సోఫాలతో, పేము కుర్చీలతో అందాన్ని, హోదాని చాటుకున్నాయి. కపర్ది వాటాకు కొంచెం మందమైన నేత బట్టపై అందంగా చేసిన పెయింట్ చిత్రకారుని హస్త నైపుణ్యం చాటుతున్నది అస్పష్టంగా. హాలు మధ్యనే కాక కనిపించే మూలల్లో పెయింట్ చేసిన పూల కుండీలలో కను వికసిత పుష్పాలు చిరునవ్వుతో ఆహ్వానిస్తున్నా, కంటికి ఎదురుగా లలిత నాకర్షించలేక పోయాయి.

మృదువుగా నొక్కుతున్న సుధ హస్తం నుంచి తన చేయిని మెల్లిగా తనవైపు లాక్కుంటూ అసంకల్పితంగా శిరసు పెత్తిన లలిత కనులు గౌరవ భావంతో మెరిశాయి. అంతకు మును పెప్పుడు ఆటకు విచ్చేశాడో కరుణ కుమార్ లలిత కంట పడగానే చకచకా తమ గదిలోకి తప్పుకున్నాడు. 'ఈ వ్యక్తిత్వాన్ని, మర్యాదను తా నెన్నటికీ తన భర్తలో దర్శించలేదు' అనుకుంటూ, అసంతృప్తిగా నిట్టూర్పు విడిచింది లలిత.

దానికి తగినట్లుగా పక్క ఇంటి వారమ్మాయి—కపర్దికి మేనమామ కుమార్తె—గంగ వీరి రాక వార్త నెలా పసి కట్టిందో కాలి అందియల్ని ఘల్లు మనిపిస్తూ పరుగెత్తుకు వచ్చింది. "ఓ! బావగారు అక్కయ్యను తీసుకు వచ్చారన్న మాట. ఇంకేం? కావలసినంత కాలక్షేపం!" అంటూ నవ్వింది, విందుగా.

ఆమె మాట అందుకుంటూ తానూ చిలిపిగా నవ్వాడు, బండిలో నుంచి సామాను దింపుతున్న కపర్ది. "మరి బావగారంటే సామాన్యు డనుకుంటు న్నావా, గంగా!" అడిగాడు గర్వంగా.

"నువ్వు సామాన్యుడవా? నువ్వు నవ్వుతూ ఇతరుల్ని నవ్వించటమే నీ ధ్యేయం. నీ దరహాసిత వదన దర్శన ప్రభావమే కాబోలు నీ పొలం సుక్షేత్రమై అధిక పంటను రాల్చుతుంది" అంది గంగ, చిలిపిగా నవ్వుతూ.

కపర్ది నవ్వాడు కొంటెగా. "ఏ ప్రభావ మున్నా నీ ప్రసన్నత తరువాతే మరి!" అన్నాడు హాస్యంగా.

"ప్చ్!" నిట్టూర్పు విడిచింది, గంగ. "అక్కయ్య సాక్షాత్తూ లలితాదేవి గనుక నీతో సరిపెట్టుకో గలుగుతుంది కానీ, మరొక స్త్రీయైతేనా. . ." అనేసింది, అనుమానంగా.

ఈసారికూడా కొంటెగానే నవ్వాడు కపర్ది. "నీకుకూడా శివుణ్ణి తెమ్మన్నా నేమిటి? మీ అక్కయ్య నన్నెలా సరిపెట్టుకో గలుగుతుందో గుర్తించ గలవు" అన్నాడు.

లలిత మోము చిట్లించింది. గంగ పసిపాప కాదు. ద్వాదశ ప్రాయని. యుక్త వయస్కురాలైన ఆమెతో ఎంత బంధుత్వమున్నా, అంత నిస్సంకోచంగానా, సరసాలు? ముఖం ముడుచుకునే స్నానానికి వెళ్ళిపోయింది. సామాను సర్దటం పూర్తి చేసి, కపర్ది గొడ్ల సావడి కేసి వెళ్ళిపోయాడు.

లలిత స్నానం చేసి వచ్చేసరికి సుధ లలితా వాళ్ళ వంట గదిలో కొంగు బిగించి మజ్జిగ చిలుకుతూంది.

"ఏమి టది? సుధ మజ్జిగ చిలక టమా? " అంటూ లలిత అచ్చెరు వందుతూంటే, సుధ మందలింపుగా—"ష్ బిగ్గరగా అనకు, వదినా!" అంటూ కరుణకుమార్‌కు వినిపించ గలదంటూ సైగ చేసింది. "మా అన్నయ్య వినగలడు. అయినా, మా అన్నయ్య వ్యవసాయం చేస్తున్నప్పుడు, నేను మజ్జిగ చిలకటం తప్పా? కాకపోతే, వదినా. . ." నడుమను క్షణ కాల మాగి నిట్టూర్పు విడిచి, "ఆయన తన పవిత్ర వృత్తిని హేయమైనదిగా, నైచ్యమైనదిగా భావించటంతో ఆయన అగౌరవాన్ని లక్ష్య పెట్టి ఆయన ననుసరించటంతో ఈ పెరుగు చిలకడం అనే పవిత్ర కార్యాన్ని మనస్ఫూర్తిగా, ధైర్యంగా చెయ్యలేక పోతున్నాను. అయినా, వదినా, ఆయన పద్ధతుల్ని నే ననుసరించుతున్నప్పుడు, ఈ కాస్త కార్యానికి నా కనుమతి నిచ్చినంతలో ఆయనకు జరిగే అవమాన మేముంది? అన్నట్లు, చెప్పటం మరిచాను. అన్నయ్య మనిద్దరకూ చీరెలు తెచ్చాడు. రా, చూద్దాం!" అంటూ వెన్నకు తీయటాన్ని వాయిదా వేస్తూ, లలిత చేయి అందుకుని గదిలోకి తీసుకు వెళ్ళింది.

కంచి, మాధవరం, ధర్మవరం పట్టు చీరెలు మూడు సుధకు, జపాన్ జార్జెట్, ఫారిన్ నైలెక్స్, పులీ పులీ చీరెలు నాలుగు లలితకు తెచ్చాడు కపర్ది.

తన చీరెల మాట అటుంచి, సుధ పట్టు చీరెలు చూసి ఆశ్చర్య పోయింది లలిత— "ఇదేమిటి? మీ అన్నయ్యపై నీకు గల అభిమానాన్ని ఋజువు పరుచు కోనా, ప్రత్యేకం పట్టు చీరెలు తెప్పించు కున్నావు?" అని.

సుధ నవ్వింది. "అవును, వదినా! మా అన్నయ్యగారిని నువ్వు అభిమానించ టం లేదూ, అలాగే! ఆఁ. అన్నట్లు మా అన్నయ్యగారు భోజనానికి వచ్చే వేళైంది" అంటూ హడావుడిగా పరుగెత్తుకు వెళ్ళి, కట్టుకున్న జరీ అంచు నేత చీరె విడిచి, అయిదు నిమిషాల్లో జార్జెట్ చీరె ధరించి వచ్చేసింది.

"బాగుంది నీ అలంకరణలో మార్పు " అంది విసురుగా లలిత.

